తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శనివారం
27 ఏప్రిల్ 2024
పేజీలు : 08

### భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థినీ

# మూడు లక్షల భారీ మెజార్టీతో గెలిపిస్తా

**రాష్ట్రంలో 20 ఏళ్లు అధికారంలో ఉంటుంది కాంగ్రెస్ పార్టీ**

**భువనగిరిలోని ఏడు నియోజకవర్గంలో మునుగోడు నియోజకవర్గ లో భారీ మెజార్టీ సాధించి చూపిసా**



**మర్రిగూడ, ఏప్రిల్ 26, జనంసాక్షి:** పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఇవ్వవలసిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం ఇప్పటికీ విజయవంతంగా కొనసాగుతుందని భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు, శుక్రవారం మర్రిగూడ మండలంలో భారీ రోడ్ షో నిర్వహించారు, మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు భారీగా జన సమీకరణ చేశారు, ర్యాలీ నిర్దేశించి మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని పేద ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని మునుగోడు ప్రజలంతా రాజన్న వైపై ఉంటారని అన్నారు, పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న కనీసం పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇండ్లు ఇవ్వలేనోడు ఇప్పుడు గెలిపిస్తే ఏం చేస్తాడని అన్నారు, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చాపల కిరణ్ కుమార్ రెడ్డిని మూడు లక్షల మెజార్టీతో గెలిపిస్తానని ఆయన అన్నారు, కార్యక్రమంలో ఏఐసిసి నాయకులు పున్న కైలాష్ నేత, మర్రిగూడ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మేకల జగన్ రెడ్డి, మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాస్ శీను, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వినమనేని రవీందర్ రావు, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మహిళా అధ్యక్షురాలు మెందు దీపిక రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట హరికృష్ణ, ముద్దం నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం జైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస చంద్రశేఖర్, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## ఈతకు వెళ్లి తండ్రి కొడుకు ప్రమాదవశాత్తు మృతి

ఆత్మకూర్ (ఎం) ఏప్రిల్ 26 (జనంసాక్షి)
రాయిపల్లి గ్రామానికి చెందిన బోడ నరేష్ అతని కుమారుడు సాయి చాడ గ్రామంలో బంధువుల ఇంటికి పండుగకి వెళ్లి ఇంటి పక్కనే ఉన్న బావిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు తండ్రి కొడుకులు ఇద్దరు మరణించారు మృతి చెందిన బాలుడు సాయి ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్నాడు మృతుడు నరేష్ గతంలో చాలా రోజులు ఆత్మకూరు రాంనగర్ కాలనిలో నివాసం ఉండి మేస్త్రిపని చేస్తూ జీవనం సాగించేవారు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.



## పలు కార్మక్రమాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల

రఘునాథపాలెం,ఏప్రిల్ 26(జనం సాక్షి)
గొల్లగూడెం రోడ్డు ,రాఘవయ్య నగర్-6 లో కనపర్తి వెంకటేశ్వర్లు నివాసంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం 15డివిజన్ పుట్టకోట లో గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనీ 15 డివిజన్,అల్లిపురం కార్పొరేటర్ రావూరి కరుణ-సైదుబాబు జన్మదిన వేడుకల్లో జరిపి వైరా రోడ్డు , అర్బన్ పోలీస్ స్టేషన్ శ్రీనగర్ కాలని లో బ్రాంచ్ నీ ప్రారంభించి, రఘునాథపాలేం మండలం రాంక్య తండా లో ధ్వజస్థంభం(నాభిశిల) నూతనం గా నిర్మించిన రామాలయం లో సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,చేనేత , సహకార,టెక్స టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాదు రమేష్ రెడ్డి , సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వరావు , కార్పొరేటర్సు రావూరి కరుణ-సైదబాబు,కమర్తపు మురళి,చావా నారాయణరావు,ఆళ్ల అంజిరెడ్డి, తల్లాడ రమేష్,తుంపాల కృష్ణమోహన్,దిరిశాల వెంకటేశ్వర్లు, నల్లమల ఆనంద్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెరుచుకోని పల్లె దావఖానాలు, నోచుకోని సబ్ సెంటర్లో వైద్య సేవలు




**గుండాల ఏప్రిల్ 26 ( జనంసాక్షి)**
యాదాద్రి జిల్లా గుండాల మండలంలో 20 గ్రామాలలో ప్రజలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందడానికి వీలు కానటువంటి ప్రజలకు దూర భారాన్ని తగ్గించి వైద్య సేవలు అందించడానికి మండల వ్యాప్తంగా 8 సబ్ సెంటర్లతో పాటుగా పల్లె దవకానాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఆయా సబ్ సెంటర్లతో ఏఎన్ఎం లను ,ఆశా వర్కర్లను పల్లె కావకానలో స్పెషల్ ఆఫీసర్లను నియమించినప్పటికీ సబ్ సెంటర్లు, పల్లె దవకణాలు తాళాలు వేసి దర్శనమిస్తున్నాయి ఆయా గ్రామాల్లో ఆర్ఎంపీల క్లినిక్లు విజయవంతంగా నడుస్తున్నప్పటికీ సబ్ సెంటర్లు పల్లె దావకానాలపై ప్రజలకు నమ్మకం లేకుండా పోయిందని విమర్శలు న్నాయి. మండల వ్యాప్తంగా సబ్ సెంటర్లకు వారంలో బుధవారం శనివారాలలో మాత్రమే సెకండ్లు వెళు _న్నారని ఆయా గ్రామాల ప్రజలు బాహాటంగానే తెలుపు తున్నారు ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ సెకండరీయంలో ప్రతిరోజు సబ్ సెంటర్ కు వెళ్తున్నారని సేవలందిసు _న్నారని చెప్తున్నారు. గ్రామాలలోకి వెళ్లి చూడగా సబ్ సెంటర్లకు పల్లె దవకానాలకు తాళాలు వేసిన దృశ్యాలు కనిపిస్తా ఉన్నాయి. అసలే ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో సబ్ సెంటర్లు పల్లెగావకణాలు తెలిసి ఉంచినట్లయితే అత్యవసర సమయంలో చికిత్స అందించడానికి వీలుగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సబ్ సెంటర్ల నిర్వాహకులు ఇంత నిర్లక్ష్యంగా విధులకు హాజరు కాకపోయినప్పటికీ సెకండరీ ఏఎన్ఎం లను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ హైమావతి ప్రతిరోజు వెళ్తున్నారని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. ఇది ఇలాగే కొనసాగితే ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసినట్లేనని పలువురు చర్చించు కుంటున్నారు. ప్రజల వైద్యసంక్షేమార్థం ప్రభుత్వం ఏఎన్ ఎం లను, ఆశా వర్కర్లను నియమించింది. ఏదేమైనా ప్రభుత్వ ఆశయా లను నీరు కాస్తున్నారని , ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ ఆశయానికి అనుకూలంగా వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రపంచంలో మానసిక ప్రశాంతతను మించింది మరొకటి లేదు

**మానసాదేవి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో.. పాల్గొన్న విద్యాశంకర భారతీ మహాస్వామిజీ**



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ప్రపంచంలో మానసిక ప్రశాంతతకు మించినది మరొకటి లేదని పుష్పగిరి పీఠాధిపతి శ్రీజగద్గురు విద్యా శంకర భారతీ మహాస్వామిజీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ మానసాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని భక్తులనుద్దేశించి మాట్లాడారు. పరమశివుడు ఒకానొక సమయంలో వైరాగ్యంతో ఉంటూ ఒకేసారి అమితానందాన్ని పొందడంతో మానసాదేవి ఉద్భవించిందని తెలిపారు. మనిషి ఆర్థిక, ఆరోగ్య, ఉద్యోగ ఎన్ని రంగాల్లోనైనా తృప్తిగా ఉన్న మానసిక ప్రశాంతత లేకపోతే ఆ జీవితానికి మనుగడ లేదన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. కలియుగంలో నామస్మరణ తోనే మోక్షం కలుగుతుందని తెలిపారు. దేవాలయాలు అభివృద్ధి చెందాలంటే భజన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.మరింత అభివృద్ధి చేసి భక్తులు అధికంగా వచ్చే విధంగా కృషి చేయాలని కమిటీ వారికి సూచించారు. అంతకు ముందు స్వామీజీని దేవాలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం సందర్భంగా అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా, సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రహ్మాండ్లపల్లి మురలీధర్, కోశాధికారి పాలవరపు రామ్మూర్తి, కమిటీ సభ్యులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బెలిదే అశోక్ , పబ్బ ప్రకాష్ రావు, కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, దేవరశెట్టి సోమయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి, గోపారపు రాజు, బ్రహ్మాండ్లపల్లి దేవిదత్తు, బోనగిరి విజయకుమార్, నూక రవి శంకర్ ,శివ ప్రసాద్ , జగదీశ్వరి,దేవాలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ, భట్టారం వంశీకృష్ణ శర్మ, థరూరి కృష్ణమాచార్యులు, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ

ఖమ్మం అర్బన్,ఎప్రిల్26(జనంసాక్షి)
ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామా సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ దండోరా డప్పుకుని బహుకరించి అభ్యర్థితో దండోరా వేయించి ఎన్నికల శంఖారావాన్ని పూరించిన.కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ ఈరోజు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఈరోజు ఖమ్మం నగరంలో గౌరవనీయులు పొంగిలేటి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు వారి నివాసంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాలనుసారం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గౌరవ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ శాఖ మాత్యులు మాదిగ కులాలకు కాంగ్రెస్ పార్టీ తగిన ప్రాధాన్యత కల్పిస్తు రాష్ట్రంలో మాదిగలకు కార్పోరేషన్ ఏర్పాటు చేయటం హర్షించదగ్గవిషయం అలాగే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు వంద రోజులో ఎస్సీ వర్గీకరణ చేస్తానని గద్దెనెక్కిన బిజెపి పార్టీ మాదిగ మాదిగ ఉప కులాలను విస్మరించి ఎన్నికల పబ్బంగు కట్టుకోవడం కోసం మళ్లీ వర్గీకరణ అంశాన్ని తీసుకొచ్చి మాదిగల మోసం చేస్తున్నా మోడీని ఓడించి గద్దతింపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పడిశాల వెంకన్న మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుప్పల్లి శ్రీనివాస్ మాదిగ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సకుర్తి కోటేశ్వరరావు మాదిగ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి దేవరకొండ కిరణ్ మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దుప్పటి ప్రకాష్ బాబు మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతిని కనకపుడి వీరస్వామి మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి భరత్ మాదిగ ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జి బొడ్డు వెంకయ్య బాబు మాదిగ మదిర నియోజకవర్గ ఇన్చార్జి తడికమల్ల కాటమయ్య మాదిగ వైరా నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగపాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొండ వెంకన్న మాదిగ పాలేరు నియోజకవర్గ నాయకులు కొన్ని వెంకట్ నారాయణ మాదిగ పాలేరు నియోజకవర్గ నాయకులు కుక్కల కృష్ణ మాదిగ ఖమ్మం నగర కన్వీనర్ చెరుకుపల్లి చిన్న భద్రయ్య మాదిగ కూసుమంచి మండల అధ్యక్షులు జంగం వెంకయ్య మాదిగ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు రాజు మాదిగ కొమ్ము రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దేవతల విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలలో పాల్గొన్న ఎం ఎల్ ఎ డాక్టర్ మట్టారాగమయి

పెనుబల్లి, ఏప్రిల్ 26(జనం సాక్షి )
పెనుబల్లి మండలం లోపలు గ్రామాలలోశుక్రవారం సత్తుపల్లి ఎంఎల్ఎ డాక్టర్. మట్టా రాగమయి దయానంద్పలు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలలో పాల్గన్నారు, గట్టు గూడెం గ్రామంలో సమ్మక్క సారలక్క, పార్ద సారధి పురం పంచాయతీ చింతలపాలెం గ్రామం లో బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజాకార్యమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగాఏర్పాటు చేసిన అన్నదానకార్యక్రమాన్ని ప్రారంభించారు,కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, నీలాద్రి దేవస్థానం చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు,బుక్కా కృష్ణ వేణి,రాజబోయిన కోటేశ్వరరావు, బొర్రాకోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, పసుమర్తి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.





## సేవాదళ్ అధ్యక్షుడుగా పాపబత్తిని నగేష్ అభినందించిన ఎమ్మెల్యే మట్ట రాగమయి

కల్లూరు ఏప్రిల్ 26(జనం సాక్షి)
సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా కల్లూరు పట్టణ పరిధిలోని విద్యానగర్ కాలనీకి చెందిన పాపబత్తిని నగేష్ నియమితులయ్యారు. ఈ నేపద్యంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పాపబత్తిని నగేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.తనపై నమ్మకంతో సేవాదళ్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టరాగమై దయానంద్ దంపతులకు నగేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.నియోజకవర్గంలో పార్టీ అభ్యున్నతికి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి అందరం సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భాగం ప్రభాకర్ చౌదరి, మట్ట రామకృష్ణ,, పరిమి భరత్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని జాతీయత భావాన్ని పెంపొందిస్తాయి..



తల్లాడ, ఏప్రిల్26(జనం సాక్షి)
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,జాతీయత భావాన్ని పెంపొందిస్తాయని ,క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు స్పష్టం చేశారుతల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ తిరునాళ్ల సందర్భంగా రెండు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు నిర్వహించగా కబడ్డీ పోటీలను తల్లాడ ఎంపీపీ , ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడల్లో రారాజైనా కబడ్డీ పోటీలను నిర్వహించడం ఈ ప్రారంభోత్సవానికి కమిటీ వారు నన్ను ఆహ్వానించడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చిందని అన్నారు. ప్రస్తుత సమాజంలో గ్రామీణ క్రీడలు అంతరించిపోతున్న సమయంలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని ఆలోచన రావడం ఎంతో ఉన్నతమైనదని ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు .ఈ మూడు రోజులు జరిగే కబడ్డీ పోటీలకు రెండు జిల్లాల నుండి ఎక్కువగా టీములు పాల్గొనుచున్న నేపథ్యంలో ఫ్లడ్ లైట్లతో డే అండ్ నైట్ మ్యాచ్ లను నిర్వహించడం జరుగుతుందని కావున క్రీడాకారులు ఆలయ కమిటీకి సహకరించవలసిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు , బాలపేట గ్రామ మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు,టిడిపి మండల నాయకులు దుగ్గినేని వెంకటయ్య,సూధా హనుమంతురావు,దొడ్డ చిన్న శ్రీనివాసరావు,దుగ్గినేని సత్యనారాయణ, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,గోన వీరయ్య,సుంకర రాజారావు, కొమ్మినేని శ్రీనివాసరావు, నున్నా చిన్న తిరుమలరావు,పేరసాని నరసింహారావు,రాయపాటి నరసింహారావు,గొడ్ల ప్రభాకర్, ఇస్నపల్లి పిచ్చయ్య,మోసే ఇష్నపల్లి గురవయ్య,నాగు, జానీ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల అదుపుకై మూడు సెక్టార్లుగా మధిర పట్టణం..

మధిర ఆర్.సి ఏప్రియల్ 26. (జనంసాక్షి) ఖమ్మం పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు మధిర పట్టణం ను 3 సెక్టార్ లుగా విభజించడం జరిగిందని మధిర పోలీస్ శాఖ తెలిపింది నేరాల నియంత్రణకు, ప్రజలకు తొందరగా అందుబాటులో ఉండే విధంగా, నేర స్థలానికి తొందరగా చేరుకునే విధంగా, లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడానికి, పబ్లిక్ సేఫ్టీ పెంచడానికి గౌరవ పోలీసు కమిషనర్ టౌన్ ఏరియా ని ఈ కింది సెక్టార్ లు గా విభజించారు. సెక్టార్-1 లో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు ఆధ్వర్యంలో ఇన్చార్జిగా 1,8,14,15,16,17,18,19,20,21, మరియు బయ్యారం, మడపల్లి లో సత్వర శాంతిభద్రతల పర్యవేక్షణ ఉంటుంది సెక్టార్ - 2 లో ఏ.ఎస్.ఐ లచ్చు ఆధ్వర్యంలో వార్డు నెంబర్ లు 2,3,9,10,22, ఆత్కూరు గిడుగుపాడు అంబారుపేట లో శాంతి భద్రతల విషయంలో సత్వర చర్యలు తీసుకుంటారు.సెక్టార్-3 లో అడిషనల్ ఎస్సై పి మొగిలి ఆధ్వర్యంలో 4,11,12,13,22,15 లో కొంత బాగం, రాయపట్నం దేశినేని పాలెం మహదేవపురం మరియు ఇల్లూరు గ్రామాలలో శాంతి భద్రతల విషయంలో సత్వర చర్యలు ఉంటాయి మధిర పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ పరిధిలో ఎక్కడ నేరాలు జరిగిన లా అండ్ ఆర్డర్ గతితప్పిన వెంటనే అక్కడ ఉన్న ఇన్చార్జిల ఆధ్వర్యంలో అక్కడకు చేరుకొని చర్యలు తీసుకుంటారు దీని వలన ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకం ఏర్పడుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## అంకమ్మ తిరుణాళ్ళను వైభవంగా నిర్వహించటం అభినందనీయం

తల్లాడ, ఏప్రిల్ 26 (జనం సాక్షి)



తల్లాడ మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ తిరుణాళ్ళసందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమాలలో భాగంగ దాతలు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు-అరుణ దంపతులు , ధనుంజరావ్-లక్ష్మిదంపతుల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతోఅన్నదాన కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు ఏకమై అంకమ్మ తిరుణాళ్ళను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించటం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమానికి అన్ని విధాలుగా సహకరిస్తు, ప్రజలను సమన్వయం చేస్తూ అంకితభావంతో సేవలందిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగాఅన్నదాన కార్యక్రమంనకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు , పుర ప్రముఖులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,కోవెల కృష్ణయ్య,దిరిశాల శ్రీనివాసరావు,దిరిశాల వెంకటయ్య,దుగ్గినేని సత్యనారాయణ, దొడ్డ సందీపులు,పేరసాని నరసింహారావు,రాయపాటి నరసింహారావుతదితరులు పాల్గొన్నారు.

## ఓటు ప్రాముఖ్యతపై అవగాహన

కల్లూరు, ఏప్రిల్ 26(జనం సాక్షి)
కల్లూరు మండలం ఉషోదయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక స్త్రీ శక్తి భవనంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఓటు యొక్క ప్రాధాన్యత, సి విజిల్ యాప్ తదితర అంశాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిదని ,ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఈ సమావేశంలో తాసిల్దారు పులి సాంబశివుడు, ఎండిఓ చంద్రశేఖర్ ఎస్ఐ షేక్ షాకి ర్ ,ఏపీ డి డిపిఎం. దర్గయ్య , డిపిఎం శ్రీనివాస్ ఏపిఎం వెంకట రామారావు,కల్లూరు సేర్ప్ ఉద్యోగులు సీసీలు, మండల సమాఖ్య. గ్రామ సమాఖ్య అధ్యక్షులు గ్రామ దీపికలు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

## రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 26 (జనంసాక్షి) :

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం ఎన్నికల ప్రచారాన్ని ఆత్మకూరు గ్రామ ఆరాధ్య దైవం రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మరియు తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొదటి వార్డు నుండి ఇంటింటికి తిరిగుతూ ఆరు గ్యారంటీలను వివరిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్ గుండేగాని ఐలయ్య ఎద్దు వెంకన్న నోముల వెంకట్ రెడ్డి,మురారిశెట్టి మల్లేశం దొంతరబోయిన భాస్కర్ కోరె మల్లేష్ కనకయ్య అశోక్ తవిటి రాములు వెంకన్న వెంకటేశ్వర్లు, ఎలగందుల సైదులు,పాశం అనంత రెడ్డి మోహన్ రెడ్డి,నోముల యాదగిరి,బొబ్బల అంజి రెడ్డి,రంగ శ్రీను ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాజు సత్యనారాయణ,బూడిది శేఖర్,దీగోజు శ్రీను,గట్టు శేఖర్,బాసని శంకర్,చేపూరి సాయి,కోరే యాదయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే పార్టీకి రాజీనామా చేస్తా..



జనం సాక్షి న్యూస్ వలిగొండ ఏప్రిల్ 26..

సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈతాప రాములు వలిగొండ మండల పట్టణ కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తుందని ఆగస్టు 15వ తేదీలోగా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తప్ప.కుండా చేసి తీరుతాడాని ఆయన మాట్లాడారు . ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే నేను సైతం కాంగ్రెస్ పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ఇతవు పలికారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ టెంపుల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):

జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గ్రేస్ చర్చి 16వ వార్షికోత్సవంను పురస్కరించుకొని గ్రేస్ టెంపుల్ లో పాస్టర్ సామ్యేల్ కిరణ్ గ్రేస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వార్షికోత్సవ మహోత్సవాన్ని, ఆధ్యాత్మిక పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. 50 రోజుల ఉపవాస కూడిక, ఏసుక్రీస్తులో బాప్తీస్తము, రక్షణ పొందిన వారు కీర్తన అర్పనలు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ, దేశ శాంతి కొరకు ప్రార్థనలు నిర్వహించినట్లు, ఏసుక్రీస్తు ఆశీస్సులు దైవజనులందరిపై, ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బి.జెర్మియ, ఎన్.టైటస్ బాబు, సిల్వి కొత్తపల్లి,నాయన్ జాషువా,హనన్యా, జ్ఞాన సంపత్, యేసు రత్నం, పాస్టర్ ఎం.డేవిడ్ రాజు, పాస్టర్ సిరివెళ్ల హనోక్ తదితరులు పాల్గొన్నారు.గ్రేస్ టెంపుల్ పాస్టర్ పూజర్ల సామ్యూల్ కిరణ్ గ్రేస్ వారు ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

# చందనపల్లి లో హెచ్.ఎం ,యు.టీ.ఎఫ్ నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో భాగంగా స్పోకెన్ తరగతులు ప్రారంభం

నల్గొండ, ఏప్రిల్ 26(జనంసాక్షి)




నల్లగొండ మండలంలోని చందనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను గత రెండు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా సమ్మర్ క్యాంపులో భాగంగా పేద విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకోవాలని తపనతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టీ.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సైదులుతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించిందని ప్రతి తల్లిదండ్రి కూడా తమ పిల్లల్ని ఇంగ్లీష్ మీడియంలో చదివించాలనే కోరిక బలంగా పెరిగిందని అందుకే అందుకే ప్రతి తల్లిదండ్రులు పిల్లల చదువుల కొరకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, సమాజంలో ఇంగ్లీష్ ఒక ప్రాదాన్యత పెరిగిందని విద్యార్థులు వేసవికాలంలో ఎండలకు తిరగకుండా ఉదయం 7 గంటల నుంచి 9:00 వరకు ఈ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు చందనపల్లి పాఠశాలలో ఉచితంగా నిర్వహించబడతాయని విద్యార్థులంతా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఉపయోగించుకొని ఇంగ్లీషులో మాట్లాడాలని సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాలడుగు పద్మ పద్మ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు పిల్లల చదువు కోసం ఎండాకాలంలో కూడా సెలవులు ఉపయోగించుకోకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం వారు చేస్తున్న కృషి అభినందనీయమని ఈ తరగతు వల్ల విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడి వారి విజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి, గేర నర్సింహ, నల్లగొండ మండల ఉపాధ్యక్షులు రాగి రవీందర్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం సమక్షంలో రెండు వందల మంది టిఆర్ఎస్ కార్యకర్తలతో మాజీ ఎంపీపీ చిట్టేటి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక..



జనం సాక్షి వలిగొండ ఏప్రిల్ 26

వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ చిట్టేటి జయమ్మ జనార్దన్ రెడ్డి ప్రస్తుత ఆరూరు సింగిల్ విండో చైర్మన్ చిట్టేటి వెంకట్ రమణారెడ్డి వలిగొండ పట్టణం లోని యాదాద్రి భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ నుండి శుక్రవారం 200 మంది కార్యకర్తలతో శాలువాతో సన్మానించి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసికాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ రెడ్డిని వలిగొండ మడలం నుండి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూత రమేష్ రాజు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గెరేసె రవి తుమ్మల శ్రీను శివశాంత్ రెడ్డి చెరుకు శివయ్య గౌడ్ జింకల దానయ్య ఆవుల స్వామి కళ్లెం బాల శంకర్ ఓరుగంటి రామచంద్ర బండ రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల మెరుపు సమ్మె

## కాంటాలు వెంటనే చేపట్టాలని రైతుల రాస్తారోకో

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో హమాలీలు శుక్రవారం మెరుపు సమ్మె చేపట్టారు.ప్లాస్టిక్ బ్యాగులలో కాంటాలు వేయమంటూ హమాలీలు వెళ్లడంతో అర్ధాంతరంగా కాంటాలు ఆగిపోయాయి.దీంతో ఆగ్రహించిన రైతులు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65పై రాస్తారోకో చేపట్టారు.దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. కాంటాలు వెంటనే చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు శుక్రవారం సుమారు 30 వేల బస్తాల ధాన్యం రావడంతో కమీషన్ దారులు ధాన్యానికి టెండర్ వేసి కొనుగోలు చేశారు.గన్నీ బ్యాగ్స్ ఇవ్వకుండా ప్లాస్టిక్ బస్తాలు ఇవ్వడంతో ఎండ వేడికి బస్తాలు తాము కాంటాలు వేయలేమని హమాలీలు కాంటాలు నిలిపి వెళ్లిపోవడంతో రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.దీంతో సూర్యాపేట మార్కెట్ చౌరస్తా వద్ద హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కోనుగోలు చేసిన ధాన్యాన్ని హమాలీలు కాంటాలు వేయకుండా మధ్యనే వెళ్లిపోవడం, వాతావరణ పరిస్థితులు బాగా లేవని, దీనికి తోడు హమాలీలు, అధికారుల మధ్య సమన్వయ లోపంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేసి కాంటాలను వేయాలని,లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రాస్తారోకో చేస్తున్న రైతులకు నచ్చచెప్పి ఆందోళన విరమింపజేశారు.

# మే డే ను జయప్రదం చేయాలి

## - సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):



ప్రపంచ కార్మిక దినోత్సవం మే దేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీతారామపురంలో నిర్వహించిన పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.1886లో చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించి పోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు.నాటి నుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే 1న మే డే ఉత్సవాలను జరుపుకుంటున్నారని అన్నారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని అన్నారు.ధరలు పెంచి పేదలపై అనేక భారాలు మోపిందని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతుల మనుగడకి నష్టం కలిగించే చర్యలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రోజురోజుకు బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక,ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో 16 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానంలో మాత్రం సిపిఎం స్నేహపూర్వక పోటీ చేస్తుందన్నారు.ఈ సమావేశంలో నాయకులు ఎల్గూరి గోవింద్, దండ వెంకట్ రెడ్డి, వల్లపుదాసు సాయికుమార్,షేక్ సైదులు, మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, మామిడి సుందరయ్య, గండమల్ల భాగ్యమ్మ, పిట్టల రాణి, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక మతోన్మాద బిజెపి పార్టీని గద్దె దించాలి

## -సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్

హుజూర్ నగర్, ఏప్రిల్ 26 (జనంసాక్షి):



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి ఓటు వేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశం నూకల లక్ష్మీనరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవకాశవాద రాజకీయాలు పెరిగిపోతున్నాయని సంతలో సరుకు లాగా ఓట్లు సీట్లు కొనుగోలు చేస్తున్నారని వీటన్నిటిని ప్రజలు గమనించి ఎవరు మంచి నాయకులూ, ప్రజల కోసం పనిచేసే వారు సమాజ అభివృద్ధి కొరకు పాటుపడే లౌకిక వాదులను ఎన్నుకోవాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే వారు అత్యధికులు కోటాని కోటీశ్వరులని ఎన్నికల్లో గెలిచి అధికారం వచ్చిన తర్వాత కోట్లు దండుకోవటానికి కార్పోరేటర్లు పయనమయ్యారన్నారు. వీటన్నిటిని చట్టాలు ఆపలేకపోతున్నాయని ప్రజలే వీరికి ఓటు రూపంలో గుణపాఠం చెప్పాలన్నారు. మతం పేరుతో ప్రజలను మభ్యపెట్టి దేవుళ్ళ సెంటిమెంటును ఉపయోగించుకొని ప్రజలను నమ్మగొలుపుతూ మోసం చేస్తున్నారని, అధికారంలోకి వచ్చి ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. ఈ అవకాశవాద మత తత్వ రాజకీయ నాయకులను వెనక్కి కొట్టాలని అన్నారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులని ఎంపీ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మేడే కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు చందాలబిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, వేలంశెట్టి వీరస్వామి, నెట్టే వెంకటేశ్వర్లు, మాదూరినరసింహచారి, షేక్ కాసిం తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి ఒక్క మోడీ తోటే సాధ్యం..

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి పార్టీ శ్రేణులు..

## మల్లెపాక సాయిబాబా... బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

తుంగతుర్తి ఏప్రిల్ 26 (జనం సాక్షి)



దేశాభివృద్ధి కేవలం ఒక్క బిజెపి పార్టీ తోటే సాధ్యమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బీజేపీ గత పది సంవత్సరాల కాలంలో దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న విధానాలను ప్రజలు హర్షిస్తూ మరొకసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేసేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా గత పది సంవత్సరాలు కాలంలో నరేంద్ర మోడీ ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దగ్గరకు చేర్చి ప్రజల హృదయాల్లో నిలిచిన ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ అన్నారు. భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ ను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మోడీ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి మరియు గతంలో భువనగిరి ఎంపీగా బూర నర్సయ్య గౌడ్ పనిచేసిన సమయంలో భువనగిరి పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధికి సంబంధించిన ప్రచార కరపత్రాలను వారు పంపిణీ చేశారు, లిబిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపైలి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్ మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పులుసు వెంకటనారాయణ పూసపెల్లి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ అంబటి రమేష్ మాజీ ఎంపీటీసీ పులి పంపుల సైదులు ఉప్పుల లింగయ్య యాదవ్ పొడేటి సాయికృష్ణ బొంకూరి నవీన్ వీరయ్య వెంకన్న మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ సారాయి అమ్మకం దారుల తాసిల్దార్ ఎదుట బైండోవర్

మర్రిగూడ, ఏప్రిల్ 26, జనం సాక్షి:



నాంపల్లి ఎక్సైజ్ అధికారులు శుక్రవారం అక్రమ సారాయి అమ్మకం దారులను మర్రిగూడ తహసిల్దారు ఎదుటబైండోవర్ చేశారు. గట్టుపల్ మండలం అంతంపేట గ్రామ పరిధిలోని దేవులతండా నుండి శివన్నగూడ గ్రామానికి అక్రమ సార అమ్మకంను ఆ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసుకొని మర్రిగూడ తహసీల్దారు బి. శ్రీనివాసులు ఎదురుగా బైండోవర్ చేశారు. గ్రామానికి చెందినఇద్దరు వ్యక్తుల నుండి 8 లీటర్ల నాటు సారాయిని ఎక్సైజ్ అధికారులు పట్టుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సైదులు ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది నాగేశ్వర్తదితరులు ఉన్నారు.



# కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

చింతపల్లి ఏప్రిల్ 26(జనం సాక్షి)

లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ అన్నారు.. చింతపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా గుడి సమీపంలో నిర్వహించిన నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సన్నహాక ఎన్నికల సమావేశంలో ముఖ్యఅతిథిగా కుందూరు జానారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పని చేయాలని అన్నారు.ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ ,ఆధ్వర్యంలో రూపొందించిన కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 5 గ్యారంటీ కార్డులను నేడు మాజీ మంత్రివర్యులు కుందురు జానారెడ్డి .దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ .నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘు వీర్ రెడ్డి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే యాదగిరి రావు, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్.మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మాధవి, పీసీసీ సభ్యులు వెనుధర్ రెడ్డి,. జాల నర్సింహారెడ్డి,.యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి కొర్ర రాంసింగ్ నాయక్ ,.మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాది గౌడ్,పార్వతి. చింతపల్లి మాజీ గ్రామ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎరుకల వెంకటయ్య గౌడ్, దోంతం సంజీవరెడ్డి, హరి నాయక్,. లింగంపల్లి వెంకటయ్య, ఎంపిటిసి, నల్లవెల్లి సదానందం,గుంజ రేణుక మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర నర్సయ్య గౌడ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి..

సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 26 జనం సాక్షి.



బిజెపి నాయకులు గుండు రాజు గౌడ్ మాజీ మండల కార్యదర్శి దేశ ప్రయోజనాల కాకాంక్షించి బిజెపి పార్టీ గెలుపును ఎవరు ఆపలేరు నారాయణపురం మండలం బిజెపి నాయకులు మాజీ మండల కార్యదర్శి గుండు రాజు గౌడ్ ప్రకటనద్వారా తెలిపారు బుర్ర నర్సయ్య గౌడ్ భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గంలో సుపరిచితుడు వృత్తిరీత్యా డాక్టర్ అయిన నరసయ్య గౌడ్ ఆదుకున్న వ్యక్తి అని అన్నారు దేశ ప్రయోజనాల కోసం నరేంద్ర మోడీ బాటలో నడిచి మరోసారి నరేంద్ర మోడీని ప్రధాని చేసే బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు బుర్ర నరసయ్య గౌడ్ ని అత్యధిక మెజార్టీతో దేశ అభివృద్ధిలో మనం కూడా భాగస్వామ్యం అవుదామని పిలుపునిచ్చారు మీ గుండు రాజు గౌడ్ బిజెపి మాజీ మండల కార్యదర్శి అల్లం దేవి చెరువు 3వార్డు సభ్యులు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పల..

సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 26.జనం సాక్షి.

సంస్థాన్ నారాయణపురం మండల బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు గొల్లూరి సాయి కుమార్ సాగర్ వివాహానికి హాజరైన నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామిలి సంస్థాన్ నారాయణపురం మండల బీజేవైఎం ఉపాధ్యక్షుడు గొల్లూరి సాయి సాగర్ వివాహానికి హాజరై నూతన దంపతులు లిగొల్లూరి సాయికుమార్ సాగర్-సిరివెన్నెలలి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నారాయణపురం లిమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామిలి ఈ యొక్క కార్యక్రమంలో నారాయణపురం బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు గొల్లూరి యాదగిరి సాగర్, గూడూరి ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసర్ల రామ ఆంజనేయులు, బల్లూరి నవీన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు



# మోడీ తోనే భారత్ అన్ని రంగాల్లో ముందంజ :మాజీ ఎంపీ బూర



చిట్యాల ఏప్రిల్ 26(జనం సాక్షి):
కమలం పువ్వు గుర్తు బిజెపి తోనే దేశంలో వికాసం వెల్లివిరుస్తుందనీ భువనగిరి మాజీ ఎంపీ బిజెపి ఎంపీ అభ్యర్థి డా.బూర నర్సయ్య గౌడ్ అన్నారు. చిట్యాల పట్టణం లో నిర్వహించిన బిజెపి కార్నర్ మీటింగ్ హాజరై మాట్లాడుతూ గతంలో ఎంపీ గా ఉన్నప్పుడు ఎయిమ్స్ నీ తీసుకొచ్చి నిరుపేదలకు వైద్యసదుపాయాలని కల్పించేలా కృషి చేశానని చెప్పారు. పిల్లలకి రూ.7వేల విలువగల ఉచిత వ్యాక్సిన్లను వేయడం జరిగిందని, ఆడబిడ్డలకు ఉచిత బ్యాంక్ అకౌంట్ లని అందించడం జరిగిందని, విశ్వకర్మ పథకం కింద మూడు లక్షల మంది లబ్ధిదారులకు పథకం చేకూరిందని కరోనా సమయంలో దేశ ప్రజలకు ఉచిత రేషన్ అందించి ఆదుకున్నారని ప్రస్తుతం కూడా మరో ఏడాది ఉచితరేషన్ ఇవ్వడానికి బీజేపీ సమాయత్తమైందని తెలిపారు.భువనగిరి పార్లమెంట్ పరిధిలో దేశం, ధర్మం, అభివృద్ధి నినాదమే బిజెపి ఎజెండా అని కాంగ్రెస్ మూటలతో వచ్చి మాటలు చెప్తారని ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి దేశ అభివృద్ధి, కుటుంబ అభివృద్ధి కమలం పువ్వు గుర్తు కి ఓటు వేయాలని అన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, ఎస్సీ మోర్చా భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ మాస శ్రీనివాస్, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ, పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీనివాస్, కార్యదర్శి గంజి గోవర్ధన్, నాయకులు కన్నెబోయిన మహాలింగం, లీగల్ సెల్ గుండాల నరేష్,గరిషే రవికాంత్, పాల రవి వర్మ జయారపు రామకృష్ణ, వివిధ హోదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలో అవీనీతి అక్రమాలకు పాల్పడుతున్నా ప్రభుత్వ పారశాల ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి

నల్గొండటౌన్, ఏప్రిల్ 26(జనంసాక్షి)
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ దొడ్డి కోమరయ్య భవనం లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ నెల25న ప్రారంభం అయిన ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయినాయి.ఇదే అదునుగా భావించిన కోంత మంది ప్రభుత్వ పారశాల ఉపాధ్యాయులు, జిల్లా స్థాయి అధికారులు, ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షల కన్వీనర్ లు కలిసి ఓపెన్ క్యాష్ పరీక్షా లుగా మార్చి నారు.నల్లగోండ జిల్లా వ్యాప్తంగా, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ పట్టణ కేంద్రంలో జరుగుతున్న ఓపెన్ టెన్త్ పరీక్షలు జరుగుతున్నా ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.రెగ్యులర్ గా బడికీ పోలేక ఇబ్బంది పడుతూ కనీసం ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలు రాసి అయిన విద్యాబ్యాసం కోన సాగించాలి అనే ఆశతో వస్తున్న బడుగు బలహీన వర్గాల నుంచి వస్తున్న పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ ఆ విద్యార్థినీ విద్యార్థుల రక్తాన్ని తాగుతున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షల కన్వీనర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ పరీక్షల్లో నిజమైన విద్యార్థులకు బదులు వేరేవారు వచ్చి పరీక్షలు రాయడం . జరుగుతుంది.ఇలా రాయడానికి సెంటర్ లో సహకరించాలంటే ఒక్కోక్క పరీక్ష కు 1000నుంచి 2000వరకు వసూలు చేస్తున్నారు. జనరల్ గా ప్రతి పరీక్ష కు500నుంచి 1000వసూలు చేస్తూ లక్షల రూపాయలు స్వాహ చేస్తున్నారు. లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి డి ఈ ఓ కు తెలిసిన తెలియనట్టు వ్యవహరించడం దేనికీ సంకేతమనీ అన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలు ఒక వ్యాపార కేంద్రాలు గా మారాని అన్నారు.విద్యాబుద్దులు నేర్పించాల్సిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పరిక్ష కేంద్రంలో తరగతి గదిలో సంచులు పట్టుకోని డబ్బులు వసూలు చేయడం చాలా దుర్మార్గమైన పని అని అన్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారిపై, ఒపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షల నిర్వాహణ అధికారి పై సమగ్ర విచారణ జరిపి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం లేనిపక్షంలో భవిష్యత్తులో పదోతరగతి పరీక్షలకు కూడ ఇలా జరిగే ప్రమాదం ఉందని తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా స్పెషల్ పోలీస్ ఆఫీసర్లు ను నియమించి ఒపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల లో అవినీతి అక్రమాలకు పాల్పడిన విద్యాశాఖ అధీకారులపై ఉక్కు పాదం మోపి పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోయే విధంగా కృషి చేయాలని లేనిపక్షంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు నివ్వడం జరుగుతుందని తెలిపారు.



# పేదింటి ఆడపిల్లకు అండగా కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత హరిదీప్ రెడ్డి

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 26 (జనంసాక్షి)
సింగారం గ్రామానికి చెందిన పల్లెర్ల లక్ష్మి దశరథ కుమార్తె వివాహానికి పేదోడంటే ప్రేమించే మనస్సున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి 10,000 వేల రూపాయలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అన్ని విధాలుగా కేహెచ్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ మల్లేష్ కృష్ణంరాజు అనిల్ శ్రీకాంత్ ఆశీర్వాదం శ్రీధర్ రాజు గణేష్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్,లో వైద్య శిబిరం..



పాలకవీడు(జనంసాక్షి)న్యూస్.
మండలంలో భవానిపురం సున్నపురాయి గని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్యం సౌజన్యంతో బాలాజీ హాస్పిటల్స్,మిర్యాలగూడ వారిచే డెక్కన్ సిమెంట్స్ కర్మాగార ఆడిటోరియం నందు పరిసర గ్రామాల ప్రజల కోసం,మహిళల ఆరోగ్యం,ఎముకల వ్యాధులు,రక్త పోటు,మధుమేహం,నరాల సంబంధ సమస్యలు మరియు సాధారణ వ్యాధులకు సంభందించిన నిపుణులైన డాక్టర్ లచే వైద్య ఆరోగ్య శిబిరంను నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని సంస్థ వైస్ ప్రెసిడెంట్ (వర్క్) యన్.శ్రీనివాస రాజు ప్రారంభించి ఆరోగ్య రక్షణ ద్వారా మన కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చుకోవాలని తెలిపారు మరియు మెరుగైన ఆరోగ్యంతో కూడిన కుటుంబ వ్యవస్థ కలిగిన దేశం ఎల్లప్పుడు సుసంపన్నంగా ఉంటుందని సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్(పి%డ% ఏ) నాగ మల్లేస్వర రావ్ తెలిపారు.ఇట్టి వైద్య శిభిరం లో బాలాజి హాస్పిటల్స్ డాక్టర్లు అభిషేక్, డాక్టర్ మల్లికార్జున్,డాక్టర్ నాగేందర్, డాక్టర్ నవీన్ కుమార్, మరియు ల్యాబ్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది సేవలందించగా,సుమారు 300 మంది ప్రజలు డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్య వారు అందించిన రవాణా సౌకర్యం, ఆహారంతో పాటు,డాక్టర్ల చే సూచించబడిన మందులను ఉచితముగా పొంది తమ హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా స్వామివారి ఊరేగింపు

హుజూర్ నగర్, ఏప్రిల్ 26 (జనంసాక్షి):
మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు శుక్రవారం ఉదయం 6 గంటలకు బాల భోగం, తీర్థ ప్రసాద గోష్టి జరిగింది. అనంతరం యాగశాలలో హోమ కార్యక్రమం, మహా పూర్ణాహుతి జరిగింది. 10 గంటలకు శ్రీ శాల్మలి కంద గోదాదేవి సన్నిధిలో నవ కలశ స్నాపనము, అభిషేకం, అర్చన వసంతోత్సవము, గోపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం మంగళాశాసనము, తీర్థ ప్రసాద గోష్టి జరిగింది. తిరిగి సాయంత్రం శ్రీ పుష్పయాగం, దేవతోద్వాసన, ద్వాదశసేవలు, సప్త వర్ణములు, (తిరమంగయాల్వర్ ఉత్సవము) ధ్వజపట ఉద్వాసన, ఆరగింపు మంగళాశాసనము తీర్థ ప్రసాద గోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో యజ్ఞచార్యులు ముడుంబై పవన్ కుమారా చార్యులు, ముడుంబై శ్రీనివాసచార్యులు, ముడుంబై లక్ష్మీ నరసింహ చార్యులు, ముడుంబై మదుసూధనా చార్యులు, లక్ష్మీ నాదాచార్యులు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, యరగాని నరసింహారావు, యరగాని గురువయ్య, బత్తిని వీరబాబు, ప్రార్థన బోయిన గంగయ్య, వేముల నరసింహారావు, మేరీగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం



మర్రిగూడ, ఏప్రిల్ 26, జనం సాక్షి: మర్రిగూడ మండల లో ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం మర్రిగూడ తాసిల్దార్ బక్క శ్రీనివాస్ నిర్వహించారు,జిల్లా ఎన్నికల అధికారి ఆదేశానుసారం మండలంలోని పోలింగ్ కేంద్రాలలో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ప్రతి ఓటరికి ఓటరు స్లిప్పులు అందే విధంగా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు ఆదేశించారు.

# జహంగీర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 26
కొండమల్లేపల్లి మండల గుమ్మడవల్లి గ్రామానికి చెందిన షేక్ జహంగీర్ ఆకస్మిక మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నార.ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ స్నేహశీలి,మృధుస్వభావి,అందరితో స్నేహంగా ఉండే జహంగీర్ గుమ్మడవల్లి గ్రామానికి మూడు పర్యాయలు ఉపసర్పంచ్ గా సేవలు అందించారని అన్నారు.జహంగీర్తో నాకు మంచి స్నేహబంధం వుండేదాని, వారితో గడిపిన క్షణాలు మరువలేనివి అని గుర్తు చేశారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మునిసిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా, ముస్లిం మత పెద్ద ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖస్మి, మొహమ్మద్ ఖుద్రతుల్లా,దూదిపాల వేణుధర్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్,సముద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించిన ఎక్సైజ్ ఎస్ ఐ. - ముగ్గురు అరెస్టు

బూర్గంపహాడ్ ఏప్రిల్ 26 (జనంసాక్షి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాకలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ సీఐ రెహమున్నిసా బేగం ఆదేశాల మేరకు ఎస్సై అల్లూరి సీతారామరాజు దాడులు నిర్వహించారు. సారపాక ఆటోస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురిని విచారించి వారి వద్ద నుండి 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారుకు సిద్ధం చేసిన 800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఆ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు. గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే శాఖాపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ ఐ అల్లూరి సీతారామరాజు తో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్

పినపాక, ఏప్రిల్ 26(జనం సాక్షి):

పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి, ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని పినపాక తాసిల్దార్ సూర్య నారాయణ సూచించారు. శుక్రవారం పినపాక మండల పరిధిలోని ఈ బయ్యారం, పోతురెడ్డిపల్లి, జానంపేట పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ సౌకర్యాలను పరిశీలించి అనంతరం మాట్లాడారు.పోలింగ్ కేంద్రాల వద్ద టాయిలెట్లు, విద్యుత్ సౌకర్యంతప్పనిసరిగా ఉండాలన్నారు. దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా ర్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అనేక అవగాహనకార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.



## మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కరించడం బిజెపి ప్రభుత్వం విఫలం: జిట్టా నగేష్

చిట్యాల ఏప్రిల్ 26(జనం సాక్షి):

దేశంలో కార్మిక, కర్షక, మధ్య తరగతి ప్రజల సమస్యల్ని పరిష్కరించడం లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమర్శించారు.చిట్యాల పట్టణ కేంద్రంలోని అయూబ్ నగర్ కాలనీలో శుక్రవారం నాడు సిపిఎం అభ్యర్థి యం డి జహంగీర్ గెలుపు కోసం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు జాతీయ బ్యాంకు లలో తీసుకున్న రుణాలు,లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసి రైతాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే సిపిఎం అభ్యర్థి యం డి జహంగీర్ ను పార్లమెంటుకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులను, హమాలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు శీలా రాజయ్య, గోకుల వెంకట్ రెడ్డి, రమేష్, లక్ష్మి, ఖాసీం,గౌసియా, షరీఫ్, శ్రీను, యాదమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఈ నియమాలు పాటించాలి

**- ఎంపీఓ వెంకటేశ్వరరావు**

పినపాక, ఏప్రిల్ 26 (జనం సాక్షి):

ప్రజలకు పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, నీటిని కచ్చితంగా క్లోరినేషన్ చేయాలని మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహకులు స్వచ్ఛమైన నీటి నిబంధనలు పాటించాకే సరఫరా చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలలో చలివేంద్రాలకు సైతం స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో సెక్రటరీ జైపాల్ రెడ్డి, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి..

చిట్యాల ఏప్రిల్ 26 (జనం సాక్షి):

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఐఎన్ టియుసి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏరగాని నాగన్నగౌడ్ కోరారు. నల్లగొండ జిల్లా చిట్యాలలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారులోకి వచ్చిన తరువాతనే ఆర్టీసీ కార్పోరేషన్ తో పాటు వివిధ ప్రభుత్వ కార్పోరేషన్లలో పనిచేసే కార్మికులకు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులతో పాటు అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోని ఆటో కార్మికులకు నయితం ఇచ్చిన హామీ మెరకు ఏడాది పన్నెండు వేల రూపాయలను ఎన్నికల కోడ్ అనంతరం అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిలకు కార్మికులంతా మద్దతునిచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఐఎన్ టీ యూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.డి. సయ్యద్, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ కామాటి లింగయ్య, టీపీసీసీ నాయకుడు వనమాల రమేష్ నేత , చిట్యాల మున్సిపాలిటి ఓబీసీ ప్రెసిడెంట్ ఎడ్ల మహాలింగం, కందుల విజయ్ కుమార్, గంగారపు గణేష్ పాల్గొన్నారు.






# యువత అడుగులు కమలం వైపు

చింతపల్లి ఏప్రిల్ 26(జనం సాక్షి)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై నమ్మకంతో యువత బిజెపి వైపు అడుగులు వేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు..

చింతపల్లి మండల కేంద్రానికి చెందిన యువ నాయకులు గజ్జె అభినవ్ గౌడ్, పాలకుర్ల రాజు గౌడ్ కేంద్రంలో బిజెపి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, నరేంద్ర మోడీ పాలన చూసి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నివాసంలో భారతీయ జనతా పార్టీ పార్టీలో చేరారు.. ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్ రెడ్డి, జిల్లా నాయకులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తి వృధా పోదు

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు**

హుజూర్ నగర్, ఏప్రిల్ 26 (జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాట యోధుల అమరుల స్ఫూర్తి వృధాగా పోదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు అన్నారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో మే డే సన్నాహక సమావేశం కామ్రేడ్ జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నియంతృత్వం మతాలతో పార్టీలకు బుద్ధి చెప్పేలా మే డే వేడుకలు నిర్వహించాలని కోరారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అన్ని వర్గాల కార్మికులు ఐక్యమత్యంతో మేడే వేడుకల్లో పాల్గొని కార్మిక సత్తా దర్శకత్వంలో చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు యల్లవుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, సోమగాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, జక్కుల శ్రీనివాస్, దేవరం రవీందర్ రెడ్డి, కుడితొట్టి స్వామి, బత్తిని మల్లయ్య పాల్గొన్నారు.



## ఇల్లిందలపాడులో విద్యుత్ హై వోల్టేజ్ సమస్యను పరిష్కరించండి

మధిర ఆర్సి,ఎప్రిల్26(జనంసాక్షి)
మధిర మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ అయినటువంటి ఇల్లిందలపాడు గ్రామంలో కరెంటు ట్రాన్స్ఫారం సింగిల్ ఫేస్ ఎర్తులు లేకపోవడం వల్ల ఐ ఓల్టేజీ వచ్చి గ్రామంలో మోటార్లు ఫ్రిజ్లు కాలిపోవడం జరుగుతున్నది కావున విద్యుత్ ఏఈ విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫారంకు లో వోల్టేజ్ రాకుండా చూడాలని కోరిన ఇల్లందుల పాడు ప్రజలు . వెంటనే ట్రాన్స్ఫారంలకు ఎర్తులు బిగించవలసిందిగా కోరిన సూర్యదేవర కోటేశ్వరరావు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మామిళ్ళపల్లి వర్ష ను అభినందించిన పట్టణ ఎస్ఐ సంధ్య

మధిర ఆర్సి,ఎప్రిల్26(జనంసాక్షి)
ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ భాగంలో 470 మార్కులకు గాను 466 మార్కులతో తెలంగాణ రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించిన మామిళ్ళపల్లి వర్ష కు మధిర పట్టణ ఎస్ఐ సంధ్య అభినందనలు తెలిపారు ఇదే స్ఫూర్తితో కష్టపడి చదివి మున్ముందు మంచి మార్కులు సాధించి ఐఏఎస్ ఐపీఎస్ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.వర్ష తండ్రి మామిళ్ళపల్లి కృష్ణ ప్రసాద్ ఈటీవీ రిపోర్టర్.




## వృద్ధులకు చేయూతను అందించాలి

వైరా,ఎప్రిల్26(జనంసాక్షి)
వైరా మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీకి చెందిన గ్రంధి ప్రవీణ్ కుమార్ శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రయానికి వెళ్లి అక్కడ ఉన్న వృద్ధులకు అల్పాహారాన్ని ప్రవీణ్ కుటుంబ సభ్యులు స్వయంగా అందించారు. ఈ సందర్భంగా గ్రంధి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై వృద్ధులకు చేయూతను అందించాలని ఆయన అన్నారు. తన పుట్టినరోజు గొల్లపూడి వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజలి, రజిని ,పద్మ తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ ప్రవేశపరీక్షా కీ విడుదల

కారేపల్లి, ఏప్రిల్26(జనంసాక్షి) :

తెలంగాణ మోడల్ స్కూల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు జరిగిన ప్రవేశ పరీక్షాల కీ శుక్రవారం విడుదల చేసినట్లు కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ తెలిపారు. మోడల్ స్కూల్లో ప్రవేశాలకు ఈనెల 7వ తేదిన ప్రవేశ పరీక్ష నిర్వహించటం జరిగిందని దానికి సంబంధించి పరీక్షా జవాబులను తెలంగాణ ఎంఎస్.సీజీజీ.జీవోవీ.ఇన్ సైట్లో ఉంచార న్నారు. అసక్తి గల వారు జవాబులను సరిచూచుకోవచ్చున్నారు.

## నూతన దంపతులను అశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే




కారేపల్లి, ఏప్రిల్26(జనంసాక్షి):
కారేపల్లి మండలం భాగ్యనగర్తండాలో శుక్రవారం జరిగిన ఇన్కంట్యాక్స్ కమీషనర్ జీవన్లాల్ అనుచరుడు భూక్యా రాంకిషోర్అనూష ల వివాహ వేడుకలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పాల్గన్నారు. నూతన దంపతులకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, మండల పరిషత్ కోఆప్షన్ ఎండీ.హనీఫ్, సుడా డైరక్టర్ బండారు కృష్ణ, మాజీ సర్పంచ్లు ఇస్లావత్ బన్సీలాల్, ఇస్లావత్ సుజాత, బీఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న, జూపల్లి రాము, ఆదెర్ల రామారావు, కరణ్సింగ్, కోటీ, హారు తదితరులు పాల్గన్నారు.



## ఘనంగా గురమ్మతల్లి కళ్యాణోత్సవం పూలకప్పెర సందడి

కారేపల్లి, ఏప్రిల్26(జనంసాక్షి) :
కారేపల్లి మండలం పేరుపల్లిలో మూడు రోజులుగా సాగుతున్న శ్రీ గురమ్మ తల్లి జాతరలో ముఖ్యఘట్టమైన గురువమ్మతల్లి సర్విరెడ్డిల కళ్యాణ వేడుక గురువారం రాత్రి ఘనంగా జరిగింది. ఈవేడుకకు పెద్ద ఎత్తున జనం హాజరైనారు. గురమ్మతల్లొసర్విరెడ్డిల కళ్యాణోత్సవం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు జరిగింది. మహిళలు, యువకులు నృత్యాలు, కోలాటం వేస్తూ ఊరేగింపు జరిపారు. జాతరలో భాగంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. జాతరలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆలయం చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, సోసైటీ డైరక్టర్ మధ్యాహ్నపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరావు, గ్రామపెద్దలు బుడిగ సత్యనారాయణ, బానోత్ వీరభద్రం, కంచర్ల శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

**ఆడవేషధారణలో మగవారు**

పేరుపల్లిలో జరుగుతున్న శ్రీగురవమ్మ తల్లి జాతర నాల్గోవ రోజు శుక్రవారం పూలకప్పెర కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం జరిగే ఈ పూలకప్పెరలో భాగంగా మగవారు ఆడవేషధారణలో ఇంటింటి ఊరేగింపుగా వెళ్లి పుసుపు, కుంకుమ్మ, పూలను సేకరించి వాటితో అమ్మవారికి పూజలు నిర్వహించారు. గురవమ్మ తల్లి చరిత్ర సంబంధించి పాటలు పాడుతూ పూజలు చేస్తారు. జాతర రాత్రి సమయంలో పేరుపల్లికి వందలాది మంది వస్తూ అమ్మవారిని దర్శనం చేసుకుంటున్నారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాలు, వినోద కార్యక్రమాల వద్ద యువకులు ఉత్సహంగా గడిపారు.

## "గణితం విభాగం జిజ్ఞాస ప్రాజెక్టు కు రాష్ట ప్రధమ బహుమతి '



ఖమ్మంటౌన్,ఎప్రిల్26(జనంసాక్షి)
ఇటీవల రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లకు తెలంగాణ కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన జిజ్ఞాస విద్యార్థి కేంద్రక అధ్యయన ప్రాజెక్టు పోటీల్లో ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల గణిత విభాగం నుంచి " పారామౌంట్ వాల్యూ ఆఫ్ వేదిక్ మేధమెటిక్స్ఇన్ కంప్యూటర్ ఇరా" అనే అంశంపై గణిత అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.అనురాధ పర్యవేక్షణలో సమర్పించిన నివేదికకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అభినందనపూర్వక ప్రకటనలో తెలిపారు.ఐదుగురు విద్యార్థినీ విద్యార్థుల బృందంలో సభ్యులు ఎస్.రక్షిత, పి.రిషిక,ె స.మనీషా,బి.లలిత,జి.చందు సమర్పించారని తెలిపారు.132 డిగ్రీ కళాశాల కు నిర్వహించిన పోటీలో గణిత విభాగం లో ప్రతిభ చూపారని వెల్లడించారు.ముప్పైవేల రూపాయల నగదు బహుమతి ని త్వరలో హైదరాబాద్ లో అందజేస్తారని తెలిపారు. ఈసందర్భంగా వైస్ ప్రిన్సిపాల్స్ డా.బి.వి.రెడ్డి,టీ.జీవన్, జిజ్ఞాస కోఆర్డినేటర్ డా.సీహెచ్.శ్రీనివాసులు ఐ.క్యూ,ఏ,సి కోఆర్డినేటర్ డా.ఏ.ఆర్.సత్యవతి, గణిత విభాగాధిపతి బి.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు డా.వి.సాంబశివరావు,కె.జ్యోతిర్మయి రాణి,కె.విఆర్ దుర్గ,ఉషాపావని తదితరులు అభినందనలు తెలిపారు .

## ముమ్మర ప్రచారం చేస్తున్న బిజెపి

ఖమ్మంటౌన్,ఎప్రిల్26(జనంసాక్షి)
భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపు కొరకు,ఖమ్మం పట్టణంలో జరుగుతున్న ముమ్మర ప్రచారంలొ భాగంగా,నేడు 31వ డివిజన్ గ్రీన్ మార్కెట్ రోడ్డు 297 వ. పోలింగ్ బూత్ లో ఇంటింటికి వెళ్లి, బిజెపి విధానాలను, ప్రధాని మోడి పాలనలో ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలొ శంకర్ గౌడ్ ,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి ని కలిసిన కారేపల్లి కాంగ్రెస్ నేతలు ఐక్యంగా పని చేయండి - పొంగులేటి

కారేపల్లి, ఏప్రిల్26(జనంసాక్షి): రాష్ట్ర రెవిన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శుక్రవారం కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో కలిసి పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. ఈసందర్భంగా నాయకులకు పలు సూచనలు చేసిననట్లు ఇమ్మడి తిరుపతిరావు తెలిపారు. కలిసిమెలిసి పని చేయాలని కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి అందరికి కలుపుకోని ముందు పోవాలని ఆదేశించా రన్నారు. మంత్రి పొంగులేటి ని కలిసిన వారిలో సోసైటీ డైరక్టర్ డేగల ఉపేందర్, నాయకులు తొగరు శ్రీను, జర్పుల ధోనీ తదితరులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన దండేటికార్ ప్రసాద్..

చింతపల్లి ఏప్రిల్ 26(జనం సాక్షి)
చింతపల్లి మండలం వింజమూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిడిదొడ్డి యాదయ్య సుగుణమ్మ కుమారుడు మిడిదొడ్డి నరసింహ వివాహ మహొత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దండేటికార్ ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీమండల సహాయ కార్యదర్శి కొండమల్లేపల్లి పట్టణంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ వేడుకలో పందుల సత్తయ్య ,ఏర్పుల జంగయ్య, యాచారం సత్యనారాయణ , బిఆర్ఎస్వి చింతపల్లి మండల అధ్యక్షులు అరేకంటి మురళి ,మహమ్మద్ హమీద్, తదితరులు పాల్గొన్నారు..

